హర్షిత్ ఇనిస్టిట్యూట్

చుట్టుగుంట, ఏలూరు రోడ్, విజయవాడ-4. Cell : 9160419854, 9030450459 www.harshithinstitute.in

ఉచిత Online Exams కొరకు www.99vidya.com

# INDIAN POLITY

## సుప్రీంకోర్టు - హైకోర్టు

**1) ఏ చట్టం ద్వారా సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు?**
1) రెగ్యులేటింగ్ చట్టం - 1773
2) పిట్స్ - ఇండియా చట్టం - 1784
3) ఛార్టర్ చట్టం - 1813
4) భారత ప్రభుత్వ చట్టం - 1858

**2) భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలన సమయంలో కలకత్తాలోని ఫోర్ట్ విలియంలో మొట్టమొదటిసారిగా ఎప్పుడు సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు?**
1) 16 మార్చి 1773 2) 17 మార్చి 1773
3) 16 మార్చి 1774 4) 16 మార్చి 1775

**3) కలకత్తాలోని ఫోర్ట్ విలియంలో తొలిసారి సుప్రీంకోర్టును ఏర్పరచినపుడు ప్రధాన న్యాయమూర్తితో కలుపుకొని మొత్తం న్యాయమూర్తుల సంఖ్య?**
1) 4 2) 5 3) 6 4) 7

**4) భారతదేశ సుప్రీంకోర్టు నిర్మాణం, న్యాయమూర్తుల అర్హతలు, అధికారాలు, విధుల గురించి వివరించే ఆర్టికల్స్?**
1) 122-145 2) 123-146
3) 124-147 4) 125-148

**5) భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినపుడు సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిని కలుపుకొని మొత్తం ఎంతమంది న్యాయమూర్తులు ఉండేవారు?**
1) 8 2) 9 3) 10 4) 11

**6) ప్రస్తుత భారత సుప్రీంకోర్టు ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది?**
1) 26 జనవరి 1950 2) 27 జనవరి 1950
3) 28 జనవరి 1950 4) 29 జనవరి 1950

**7) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంటుంది?**
1) రాష్ట్రపతి 2) ఉపరాష్ట్రపతి
3) పార్లమెంట్ 4) ప్రధానమంత్రి

**8) ప్రస్తుతం సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తిని కలుపుకొని ఎంత మంది న్యాయమూర్తులు కలరు?**
1) 30 2) 31 3) 32 4) 33

**9) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీకాలం?**
1) ఆరు సంవత్సరాలు
2) ఏడు సంవత్సరాలు
3) ఐదు సంవత్సరాలు
4) పదవీకాలం నిర్ణయించలేదు

**10) భారతదేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సంబంధించి కింది అంశాలను పరిశీలించండి?**
ఎ. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది.
బి. ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తికి 1,30,000 రూపాయలు, న్యాయమూర్తులకు 1,00,000 రూపాయలను భారత సంఘటిత నిధి నుండి చెల్లిస్తున్నారు.
సి. పార్లమెంట్ అభిశంసన తీర్మానం మేరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగిస్తారు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి 4) ఎ, బి, సి

**11) క్రింది వాటిని జతపరచండి**

| సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య (ప్రధాన న్యాయమూర్తితో కలిపి) | పెంచిన సంవత్సరం |
|---|---|
| ఎ) 18 | 1. 1986 |
| బి) 4 | 2. 1950 |
| సి) 25 | 3. 1774 |
| డి) 8 | 4. 1977 |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 4 | 2 | 1 | 3 |
| 2) | 4 | 3 | 2 | 1 |
| 3) | 3 | 4 | 1 | 2 |
| 4) | 4 | 3 | 1 | 2 |

**12) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి......**
ఎ. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65 సంవత్సరాల వరకు పదవిలో కొనసాగుతారు.
బి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మరియు ఇతర న్యాయమూర్తులను జాతీయ న్యాయ నియామకాల కమీషన్ సిఫారసు మేరకు రాష్ట్రపతి నియమిస్తాడు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**13) కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
ఎ. భారత ప్రభుత్వ చట్టం - 1935 ద్వారా మన దేశంలో ఫెడరల్ కోర్టు ఏర్పడింది.
బి. ఫెడరల్ కోర్టు స్థానంలో 26 జనవరి 1950లో భారత సుప్రీం కోర్టు ఏర్పడింది.
సి. సుప్రీంకోర్టు అధికార పరిధి ఫెడరల్ కోర్టు అధికార పరిధి కన్నా ఎక్కువ.
పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) ఎ, బి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**14) సుప్రీంకోర్టు న్యాయ సమీక్షాధికారం (Judicial Review) కు సంబంధించి .....**

ఎ. న్యాయసమీక్ష అనే భావనను అమెరికా నుండి స్వీకరించాము.

బి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లయితే వాటిని కొట్టివేసే అధికారం సుప్రీంకోర్టుకు కలదు.

సి. గోలక్‌నాథ్ కేసు, కేశవానంద భారతీ కేసు ..... వంటి వాటిలో న్యాయ సమీక్షాధికారాన్ని సుప్రీంకోర్టు ఉపయోగించింది.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) బి, సి మాత్రమే 4) ఎ, బి, సి

**15) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన తర్వాత రాష్ట్రపతిగా పోటీ చేసి ఓడిపోయినది?**

1) K. సుబ్బారావు 2) K. అప్పారావు

3) M. సుబ్బారావు 4) P. సుబ్బారావు

**16) అభిశంసన తీర్మానాన్ని ఎదుర్కొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరు?**

1) P. రామస్వామి 2) V. రామస్వామి

3) L. రామస్వామి 4) M. రామస్వామి

**17) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అందుబాటులో లేనప్పుడు రాష్ట్రపతి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని నియమించే సందర్భం......?**

ఎ. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి స్థానం ఖాళీగా ఉన్నపుడు.

బి. ప్రధానన్యాయమూర్తి తాత్కాలికంగా అందుబాటులో లేనప్పుడు

సి. తన విధులను నిర్వర్తించలేని స్థితిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉన్నప్పుడు.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) సి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి, సి

**18) ఇంతవరకు మన రాష్ట్రపతులు ఎన్ని అంశాలకు సంబంధించిన వివాదాలలో సుప్రీంకోర్టు సలహాను కోరడమైనది?**

1) 12 2) 13 3) 14 4) 15

**19) న్యాయ సమీక్ష (Judicial Review) కు సంబంధించి కింది వాటిని పరిశీలించండి?**

ఎ. శాసనాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నాయా లేదా అని పరిశీలించే అధికారమే - న్యాయ సమీక్షాధి కారం.

బి. న్యాయ సమీక్ష గురించి పరోక్షంగా తెలిపే ఆర్టికల్ 13 (2).

సి. 24, 25వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయ వ్యవస్థ యొక్క న్యాయసమీక్ష అధికారాన్ని కుదించటం జరిగింది.

డి. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయ సమీక్ష అధికారాన్ని యథావిధిగా తిరిగి పునరుద్ధరించారు.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) బి, సి, డి మాత్రమే 4) ఎ, బి, సి, డి

**20) మనదేశపు ప్రథమ న్యాయాధికారి?**

1) అటార్నీ జనరల్ 2) అడ్వకేట్ జనరల్

3) సోలిసిటర్ జనరల్ 4) రాష్ట్రపతి

**21) అటార్నీ జనరల్ తన రాజీనామాను ఎవరికి అందజేస్తాడు?**

1) ఉపరాష్ట్రపతి 2) రాష్ట్రపతి

3) ప్రధానమంత్రి 4) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి

**22) ప్రస్తుతం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య?**

1) ఒక ప్రధానన్యాయమూర్తి, 29 మంది న్యాయమూర్తులు

2) ఇద్దరు ప్రధానన్యాయమూర్తులు, 30 మంది న్యాయమూర్తులు

3) ఒక ప్రధాన న్యాయమూర్తి, 31 మంది న్యాయమూర్తులు

4) ఒక ప్రధాన న్యాయమూర్తి, 30 మంది న్యాయమూర్తులు

**23) భారతదేశంలోని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం ఎవరి సమక్షంలో చేస్తారు?**

1) ప్రధానమంత్రి 2) అటార్నీ జనరల్

3) ఉపరాష్ట్రపతి 4) రాష్ట్రపతి

**24) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి, న్యాయమూర్తుల పదవీవిరమణ వయస్సు ఎంత?**

1) 62 సంవత్సరాలు 2) 63 సంవత్సరాలు

3) 64 సంవత్సరాలు 4) 65 సంవత్సరాలు

**25) భారత న్యాయవ్యవస్థ ఏ దేశ న్యాయవ్యవస్థతో పోలి వుంది?**

1) గ్రేట్ బ్రిటన్ 2) ఐర్లండ్

3) అమెరికా 4) స్విట్జర్లాండ్

**26) భారత్ సుప్రీంకోర్టులో తాత్కాలిక న్యాయమూర్తులను నియమించునది?**

1) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి

2) లోక్‌సభ స్పీకరు

3) రాజ్యసభ స్పీకరు

4) రాష్ట్రపతి అనుమతితో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**27) సుప్రీంకోర్టు ఏ కేసులో న్యాయసమీక్షాధికారం రాజ్యాంగ మౌలిక సూత్రంలో భాగమని తీర్పు చెప్పింది?**

1) గోలక్‌నాథ్ vs పంజాబ్

2) గోలక్‌నాథ్ vs ఉత్తరప్రదేశ్

3) మినర్వామిల్స్ vs ఢిల్లీ ప్రభుత్వం

4) మినర్వామిల్స్ vs కేంద్రప్రభుత్వం

**28) సుప్రీంకోర్టు ఏ కేసులో 'సమాఖ్య' విధానం రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమేనని తీర్పు వెలువరించింది?**

1) S.R. బొమ్మై కేసు 2) R.S. బొమ్మైకేసు

3) బొంబాయి కేసు 4) ఉన్నిక్రిష్ణన్ కేసు

**29) కింది వాటిలో సరిగా జతపరచనది ఏది?**

1) రాజస్థాన్ హైకోర్టు - జోథ్‌పూర్

2) అస్సాం హైకోర్టు - గౌహతి

3) కేరళ హైకోర్టు - త్రివేండ్రం

4) ఉత్తరాంచల్ హైకోర్టు - నైనిటాల్

**30) ప్రత్యేక హైకోర్టును కల్గి ఉన్న ఏకైక కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో ఎపుడు ఏర్పాటు చేశారు?**

1) 1965 2) 1966

3) 1967 4) 1968

**31) హైకోర్టు, న్యాయమూర్తుల సంఖ్యను ఎవరు నిర్ణయిస్తారు?**

1) పార్లమెంటు 2) సుప్రీంకోర్టు

3) రాష్ట్రపతి 4) లోక్‌సభ స్పీకరు

**32) భారతదేశంలో అతిప్రాచీనమైన హైకోర్టు ఏది?**

1) మద్రాస్ హైకోర్టు 2) అలహాబాద్ హైకోర్టు

3) కలకత్తా హైకోర్టు 4) బాంబే హైకోర్టు

33) మనదేశంలో హైకోర్టు అధికార పరిధిని పెంచే అధికారం ఎవరికి కలదు?
1) రాష్ట్రపతి 2) సుప్రీంకోర్టు
3) పార్లమెంట్ 4) హైకోర్టు ప్రధానన్యాయమూర్తి

34) మనదేశంలో హైకోర్టు న్యాయమూర్తుల పెన్షన్ ఎక్కడినుండి చెల్లిస్తారు?
1) రాష్ట్ర సంఘటిత నిధి
2) కేంద్ర సంఘటిత నిధి
3) రిజర్వ్ బ్యాంక్ 4) రాష్ట్ర బడ్జెట్

35) కింది వాటిని జతపరచండి?

| సుప్రీంకోర్టు మహిళా న్యాయమూర్తి | పదవీకాలం |
|---|---|
| ఎ) రుమాపాల్ | 1. 2014-2020 |
| బి) R. భానుమతి | 2. 2010-2014 |
| సి) జ్ఞానసుధామిశ్రా | 3. 2000-2006 |
| డి) సుజాతా మనోహర్ | 4. 1994-1999 |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 3 | 2 | 1 | 4 |
| 2) | 2 | 4 | 1 | 3 |
| 3) | 4 | 1 | 2 | 3 |
| 4) | 3 | 1 | 2 | 4 |

36) ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని 12 జూన్ 1975లో తీర్పు ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఎవరు?
1) జస్టిస్ జగన్నాథ సిన్హా
2) జస్టిస్ జగ్మోహన్‌లాల్ సిన్హా
3) జస్టిస్ కన్వర్ బహదూర్
4) జస్టిస్ జయేంద్రనాథ్ సిన్హా

37) మద్రాస్, బొంబాయి, కలకత్తా హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1862 2) 1863
3) 1864 4) 1865

38) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అభిశంసనకు సంబంధించి......
ఎ. అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్ ఉభయ సభల్లో దేనిలోనైన ప్రవేశపెట్టవచ్చు.
బి. అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో 100 మంది సభ్యులు, రాజ్యసభలో 50 మంది సభ్యుల మద్దతు అవసరం.
సి. పార్లమెంట్ అభిశంసన తీర్మానం మేరకు రాష్ట్రపతి తొలగిస్తారు.
డి. ఇప్పటి వరకు జస్టిస్ V. రామస్వామిని మాత్రమే ఈ విధంగా అభి శంసన తీర్మానం ద్వారా తొలగించారు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

39) ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం ప్రవేశపెట్టినపుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
1) జస్టిస్ P.S. భగవతి
2) జస్టిస్ P.N. భగవతి
3) జస్టిస్ P.L. భగవతి
4) జస్టిస్ R.S. పాఠక్

40) పార్లమెంట్, ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టును రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ద్వారా ఏర్పాటు చేయవచ్చు?
1) 130 2) 131 3) 132 4) 133

41) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు దేశంలోని కోర్టులన్నీ లోబడే ఉండాలని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో పేర్కొన్నారు?
1) 140 2) 141 3) 142 4) 143

42) దేశంలోనే హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి అయిన లీలాసేథ్ ఏ రాష్ట్ర హైకోర్టులో ప్రధానన్యాయమూర్తి విధులు నిర్వహించారు?
1) ఢిల్లీ హైకోర్టు 2) హర్యానా
3) హిమాచల్‌ప్రదేశ్ 4) ఉత్తరప్రదేశ్

43) హైకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా లీలాసేథ్, ఏ హైకోర్టులో విధులు నిర్వహించారు?
1) ఢిల్లీ హైకోర్టు
2) హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు
3) అలహాబాద్ హైకోర్టు
4) హర్యానా హైకోర్టు

44) కింది వాటిని జతపరచండి

| సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు | పదవీకాలం |
|---|---|
| ఎ) అజిత్‌నాథ్‌రే | 1. 12.07.1985-20.12.1986 |
| బి) సర్వమిత్ర సిక్రీ | 2. 30.06.1966-11.04.1967 |
| సి) కోకా సుబ్బారావు | 3. 22.01.1971-25.04.1973 |
| డి) ప్రఫుల్లచంద్ర నట్వర్‌లాల్ భగవతి | 4. 25.04.1973-28.01-1977 |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 4 | 3 | 2 | 1 |
| 2) | 4 | 3 | 1 | 2 |
| 3) | 3 | 4 | 1 | 2 |
| 4) | 3 | 4 | 2 | 1 |

45) 'కోర్ట్ ఆఫ్ రికార్డు' (Court of record) కు సంబంధించి......
ఎ. ఆర్టికల్ 129 ప్రకారం సుప్రీంకోర్టు అధికారిక వ్యవహారాలను నమోదుచేసి భద్రపరిచే న్యాయస్థానంగా పనిచేస్తుంది.
బి. కోర్ట్ ఆఫ్ రికార్డ్ సమర్పించిన సమాచారాన్ని అన్ని న్యాయస్థానాలు సాక్ష్యంగా పరిగణిస్తాయి.
సి. ఒకసారి కోర్టు రికార్డులోకి వెళ్ళిన అంశం చట్టంతో సమానంగా గౌరవించబడి దాని ధిక్కరణ కోర్టు కింద పరిగణించడం జరుగుతుంది.
పై వాటిలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, సి 4) ఎ, బి, సి

46) జాతీయ న్యాయ అకాడమి ఎక్కడ కలదు?
1) హైదరాబాద్ 2) భోపాల్
3) బెంగుళూరు 4) ఢిల్లీ

47) భారత్ అటార్నీ జనరల్‌కు సంబంధించి......
ఎ. రాజ్యాంగంలోని ఆర్టికల్ 76 ప్రకారం మన దేశానికి ఒక అటార్నీ జనరల్ ఉంటాడు.
బి. అటార్నీ జనరల్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

నియమిస్తాడు.
సి. రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతకాలం అటార్నీ జనరల్ ఆ పదవిలో కొనసాగుతాడు.
డి. అటార్నీ జనరల్‌గా నియమితుడయ్యే వ్యక్తికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియామకానికి కావలసిన అర్హతలన్నీ ఉండాలి.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

| | |
|---|---|
| 1) ఎ, బి, సి | 2) బి, సి, డి |
| 3) ఎ, సి, డి | 4) ఎ, బి, సి, డి |

**48) సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియామకానికి సంబంధించి సరికాని అంశం ఏది?**

1) భారతీయ పౌరుడై ఉండాలి.
2) పది సంవత్సరాలు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
3) కనీసం 5 సంవత్సరాలు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి.
4) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియామకం కావడానికి కనీస వయస్సు 35 సంవత్సరాలు.

**49) కింది వాటిని జతపరచండి**

| హైకోర్టు పేరు | ఏర్పడిన సం॥ |
|---|---|
| ఎ) మద్రాస్ | 1. 2013 |
| బి) అలహాబాద్ | 2. 1966 |
| సి) ఢిల్లీ | 3. 1862 |
| డి) మణిపూర్ | 4. 1866 |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 3 | 4 | 2 | 1 |
| 2) | 4 | 3 | 1 | 2 |
| 3) | 2 | 1 | 3 | 4 |
| 4) | 4 | 3 | 2 | 1 |

**50) భారత న్యాయవ్యవస్థకు సంబంధించి......**

ఎ. న్యాయసమీక్ష అధికారాన్ని కలిగి ఉండటం అమెరికాను పోలి ఉంటుంది.
బి. సుప్రీంకోర్టు తన తీర్పును తనే మార్పు చేసుకొనే అధికారం ఉంది. దీనినే పున:సమీక్షాధికారం అంటారు.
సి. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే విషయంలో సుప్రీంకోర్టుదే అంతిమ నిర్ణయం
పై వాటిలో సరైనవి ఏవి?

| | |
|---|---|
| 1) ఎ మాత్రమే | 2) బి మాత్రమే |
| 3) బి, సి | 4) ఎ, బి, సి |

**51) ప్రపంచంలో మొట్టమొదట ఏ దేశంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (PIL) అమలుచేయడం జరిగింది?**

| | |
|---|---|
| 1) USA | 2) భారత్ |
| 3) జర్మని | 4) రష్యా |

**52) కామన్ సివిల్ కోడ్ అనే అంశం మన రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ఉంది?**

1) 4 2) 14 3) 44 4) 144

**53) ఏ దేశ రాజ్యాంగం నుండి న్యాయసమీక్షాధికారం (Judicial Review) గ్రహించారు?**

| | |
|---|---|
| 1) USA | 2) రష్యా |
| 3) జర్మని | 4) ఫ్రాన్స్ |

**54) మనదేశంలో హైకోర్టు న్యాయమూర్తి ఎవరి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తాడు?**

1) ముఖ్యమంత్రి 2) గవర్నర్
3) అడ్వకేట్ జనరల్
4) హైకోర్టు ప్రధానన్యాయమూర్తి

**55) భారతదేశ అటార్నీ జనరల్‌కు సంబంధించి......**

ఎ. రాజ్యాంగంలోని ఆర్టికల్ 78 ప్రకారం భారతదేశానికి ఒక అటార్నీ జనరల్ ఉంటాడు.
బి. రాష్ట్రపతికి విశ్వాసం ఉన్నంతకాలం అటార్నీ జనరల్ ఆ పదవిలో కొనసాగవచ్చు.
సి. తన విధి నిర్వహణలో భాగంగా భారతదేశంలోని ఏ కోర్టులోనైనా ప్రవేశించే అధికారం అటార్నీ జనరల్‌కు ఉంటుంది.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

| | |
|---|---|
| 1) ఎ మాత్రమే | 2) బి, సి |
| 3) ఎ, బి, సి | 4) ఏదీకాదు |

**56) భారత పార్లమెంటులో జరిగే అన్ని సమావేశాలకు, ఉభయసభల సంయుక్త సమావేశానికి హాజరయ్యే హక్కును కల్గి ఉండి, ఓటింగ్‌లో పాల్గొనే హక్కు లేనిది కింది వారిలో ఎవరికి?**

| | |
|---|---|
| 1) అడ్వకేట్ జనరల్ | 2) లోక్‌సభ స్పీకర్ |
| 3) అటార్నీ జనరల్ | 4) సొలిసిటర్ జనరల్ |

**57) మనదేశంలో కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉన్న రాష్ట్రం?**

| | |
|---|---|
| 1) తెలంగాణ రాష్ట్రం | 2) గోవా |
| 3) పశ్చిమబెంగాల్ | 4) ఉత్తరప్రదేశ్ |

**58) సుప్రీంకోర్టు, హైకోర్టులు జారీ చేసే రిట్లకు సంబంధించి.....**

ఎ. రిట్లను జారీచేసే అధికారాన్ని, ఆర్టికల్ 32 ద్వారా సుప్రీంకోర్టుకు, ఆర్టికల్ 226 ద్వారా హైకోర్టుకు రాజ్యాంగం కల్పించింది.
బి. ఆర్టికల్ 32 ద్వారా సుప్రీంకోర్టును ప్రాథమిక హక్కుల రక్షణ కోసం ఆశ్రయించడం మాత్రమే ప్రాథమిక హక్కుగా పేర్కొన్నారు.
సి. ఆర్టికల్ 226 ద్వారా ప్రాథమిక హక్కుల రక్షణ లేదా మరే ఇతర విషయాల్లోనైనా హైకోర్టు రిట్లు జారీ చేయవచ్చు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

| | |
|---|---|
| 1) ఎ మాత్రమే | 2) బి మాత్రమే |
| 3) ఎ, సి మాత్రమే | 4) ఎ, బి, సి |

**59) కింది వాటిలో సరికానిది ఏది?**

1) అటార్నీ జనరల్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు.
2) అటార్నీ జనరల్ పదవీకాలం 6 సంవత్సరాలు.
3) భారతదేశానికి ప్రప్రథమ న్యాయాధికారి (First Law Officer of India)
4) అటార్నీ జనరల్ రాజీనామా చేయాలనుకుంటే తన రాజీనామా రాష్ట్రపతికి సమర్పించాలి.

**60) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తాడు.
బి. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేటప్పుడు రాష్ట్రపతి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పనిసరిగా సంప్రదించాల్సి ఉంటుంది.
పై వాటిలో సరైనవి ఏవి?

| | |
|---|---|
| 1) ఎ మాత్రమే | 2) బి మాత్రమే |
| 3) ఎ, బి | 4) ఏదీకాదు |

**61) మన రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ న్యాయ సమీక్షకు అవకాశం కల్పించును?**

1) 3 2) 13 3) 113 4) 133

**62) జస్టిస్ జగదీష్ సింగ్ కెహర్‌కు సంబంధించి.....**

ఎ. సుప్రీంకోర్టు జడ్జిగా 13 సెప్టెంబరు 2011 నుండి కొనసాగుతున్నారు.

బి. 'జాతీయ న్యాయ నియమకాల కమీషన్' (NJAC) చట్టము చెల్లదని తీర్పునిచ్చిన రాజ్యాంగ ధర్మాసనమునకు అధ్యక్షుడిగా వ్యవహరించారు.

సి. భారతదేశంలో అతిపెద్ద కుంభకోణం అయిన 2G స్కామ్‌పై తీర్పును ఇచ్చినది J.S. కెహర్.

డి. సీనియార్టీ ప్రకారం భారతదేశ 44వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 4 జనవరి 2017-28 ఆగష్టు 2017 వరకు నియమితులయ్యే అవకాశం కలదు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ, బి, సి 2) బి, సి, డి

3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**63) కింది వాటిలో తప్పుగా జతపరిచింది ఏది?**

| సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి | - | సొంత రాష్ట్రం |
|---|---|---|
| 1) కోకా సుబ్బారావు | - | ఆంధ్రప్రదేశ్ |
| 2) K.G. బాలకృష్ణన్ | - | కేరళ |
| 3) T.S. ఠాకూర్ | - | జమ్మూ & కాశ్మీర్ |
| 4) M.M. పూంచీ | - | తమిళనాడు |

**64) కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**

ఎ. ఆంధ్రప్రదేశ్ నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన మొదటి వ్యక్తి కోకా సుబ్బారావు.

బి. తమిళనాడు నుండి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన మొదటి వ్యక్తి జస్టిస్ M. పతంజలి శాస్త్రి.

సి. భారతదేశ సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తి (1950-1951) అయిన హరిలాల్ జైకిసుందాస్ కానియా ప్రస్తు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో జన్మించారు.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఎ, బి, సి

**65) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. భారతదేశ రాష్ట్రపతిగా వ్యవహరించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి M. హిదయతుల్లా.

బి. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అత్యధిక కాలం పనిచేసినది Y.V. చంద్రచూడ్.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి 4) ఏదీకాదు

**66) క్రింది వాటిలో తప్పుగా ఉన్నది ఏది?**

1) సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి - ఫాతిమా బీబి

2) సుప్రీంకోర్టు రెండవ మహిళా న్యాయమూర్తి - R. భానుమతి

3) సుప్రీంకోర్టులో అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానన్యాయమూర్తి - K. నాగేందర్ సింగ్

4) కేశవానంద భారతి కేసు సమయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా S.M. సిక్రి ఉన్నారు.

**67) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. కేంద్ర పాలనా ట్రిబ్యునల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు హైకోర్టు న్యాయమూర్తుల హోదా ఉంటుంది.

బి. ట్రిబ్యునల్స్‌లో ఇచ్చిన తీర్పులను హైకోర్టులకు, సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి వీలులేదు.

సి. లోక్‌సభ సెక్రటేరియట్, రాజ్యసభ సెక్రటేరియట్ ఉద్యోగులు పాలనా ట్రిబ్యునల్స్ పరిధిలోనికి వస్తారు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి, సి మాత్రమే

3) సి మాత్రమే 4) ఎ, సి మాత్రమే

**68) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. పాలనా ట్రిబ్యునల్స్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం ప్రాథమిక కోర్టుల పనిభారం తగ్గించడం.

బి. పార్లమెంటు చట్టం ద్వారా కేంద్ర పాలనా ట్రిబ్యునల్స్‌ను న్యూఢిల్లీలో 1 నవంబర్ 1985లో ఏర్పాటు చేశారు.

సి. స్వరణ్‌సింగ్ కమిటీ సిఫారసు ప్రకారం పాలనా ట్రిబ్యునల్స్‌ను 1976వ సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 333A ఆర్టికల్‌లో చేర్చారు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ, బి 2) బి, సి

3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**69) కింది వాటిలో సరైనది ఏది?**

1) హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తాడు.

2) ఆర్టికల్ 219 ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒకే హైకోర్టు ఉంటుంది.

3) భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైకోర్టును 1872లో కలకత్తాలో ఏర్పాటు చేశారు.

4) హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రాలను బట్టి మారును.

**70) రెండు లేదా అంతకన్న ఎక్కువ రాష్ట్రాలకు, ఒకే హైకోర్టును ఏర్పాటుచేసుకొనే అవకాశం ఏ రాజ్యాంగ సవరణ ద్వారా లభించింది?**

1) ఆరవ 2) ఏడవ

3) పదవ 4) పదిహేనవ

**71) జస్టిస్ V.R. కృష్ణ అయ్యర్‌కు సంబంధించి.......**

ఎ. పొలిటికల్ బ్యాగ్‌గ్రౌండ్ కలిగి, సుప్రీంకోర్టు జడ్జి అయిన మొదటి వ్యక్తి. ఇతను కేరళా రాష్ట్రంలో EMS నంబూద్రిప్రసాద్ ప్రభుత్వం లో మంత్రిగా చేశారు.

బి. అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హత కేసు విచారించారు.

సి. జ్యుడిషియల్ ఆక్టివిజమ్ మరియు పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (PIL) అమల్లోకి రావడానికి తోడ్పడిన నల్గురిలో ఈయన ఒకరు.

డి. 13 జూలై 1987లో రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో R. వెంకట్రామన్‌ను ప్రత్యర్థిగా V.R. కృష్ణ అయ్యర్ పోటీ పడ్డారు.

పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ, బి, సి 2) బి, సి, డి

3) ఎ, బి, సి, డి 4) ఏదీయకాదు

**72) కింది వాటిలో సరైనది ఏది?**

1) ఎమర్జన్సీ కాలంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి - J.S. వర్మ

2) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అతి తక్కువకాలం పనిచేసినది - Y.V. చంద్రాచూడ్

3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎక్కువ కాలం పనిచేసినది - కమల్ నారాయణసింగ్

4)ఆంధ్రప్రదేశ్ (రాజమండ్రి) నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినది - K. జస్టిస్ సుబ్బారావు.

**73) కింద పేర్కొన్న ఏ హైకోర్టు, ఉమ్మడి హైకోర్టుగా (రెండు లేదా మూడు రాష్ట్రాలకు కలిపి) పనిచేయదు?**

1) గౌహతి 2) బాంబే
3) పంజాబ్ 4) మేఘాలయ

**74) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. మనదేశంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన మొదటి మహిళ - లీలాసేథ్ (హిమాచల్‌ప్రదేశ్)
బి. మనదేశంలో హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన మొదటి మహిళ - అన్నాచాందీ (కేరళ)
సి. మనదేశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన మొదటి మహిళ - జస్టిస్ భానుమతి (తమిళనాడు)
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**75) తాత్కాలిక భారత రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవులను నిర్వహించిన ఏకైక వ్యక్తి ఎవరు?**

1) జస్టిస్ N. హిదయతుల్లా
2) జస్టిస్ M. హిదయతుల్లా
3) జస్టిస్ L. హిదయతుల్లా
4) జస్టిస్ R. హిదయతుల్లా

**76) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. భారత కౌన్సిల్ చట్టం - 1861 ప్రకారం కలకత్తాలో తొలి హైకోర్టును 1862లో ఏర్పాటు చేశారు.
బి. కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో 1986లో హైకోర్టును ఏర్పాటు చేశారు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**77) కింది వాక్యాలలో తప్పుగా ఉన్నది?**

1) రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.
2) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను రాష్ట్రపతి నిర్ణయిస్తారు.
3) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పార్లమెంట్ నిర్ణయిస్తుంది.
4) ఎప్పుడైన హైకోర్టులో పని ఒత్తిడి పెరిగినప్పుడు అదనపు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తాడు.

**78) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. రాష్ట్ర గవర్నర్ సమక్షంలో, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.
బి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు తమ రాజీనామాలను రాష్ట్రపతికి సమర్పించాలి.
సి. రాష్ట్రపతి ద్వారా నియమితులయ్యే, హైకోర్టు అదనపు న్యాయమూర్తుల గరిష్ట పదవీకాలం 4 సంవత్సరాలు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
3) ఎ, బి, సి మాత్రమే 4) ఏదీకాదు

**79) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన తరువాత సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిని అవలంబించవచ్చు.
బి. హైకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ తరువాత వారు పనిచేసిన హైకోర్టులలో తప్ప, ఇతర హైకోర్టులలో, న్యాయవాద వృత్తిని అవలంబించవచ్చు.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**80) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. రాష్ట్రంలో గవర్నర్ పదవి ఖాళీ ఏర్పడిన సందర్భంలో, తాత్కాలిక గవర్నర్‌గా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పని చేస్తారు.
బి. హైకోర్టు ప్రాథమిక హక్కులను సంరక్షించేందుకు ఆర్టికల్ 236 ప్రకారం 5 రిట్‌లను జారీ చేస్తుంది.
సి. హైకోర్టు, రాష్ట్రంలో న్యాయవాద వృత్తికి సంబంధించిన న్యాయ నిబంధనలను రూపొందిస్తుంది.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**81) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. పాట్నా హైకోర్టు (బీహార్)లో ఒక్కరోజు మాత్రమే ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేసింది - భాగ్వతి ప్రసాద్ ఝా (2 జనవరి 1988 - 2 జనవరి 1988)
బి. మనదేశంలో మొట్టమొదటి మహిళా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీలాసేత్, 5 ఆగస్టు 1991 నుండి 19 అక్టోబరు 1992 వరకు హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టులో విధులు నిర్వహించారు.
సి. సొంత రాష్ట్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయ కూడదనే నిబంధన 1975వ సంవత్సరం నుంచి అమలులో ఉన్నది.
పై వాక్యాలలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**82) కింది వాక్యాలలో తప్పుగా ఉన్నది ఏది?**

1) ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులను భంగం కల్గినపుడు ఆ వ్యక్తి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు.
2) ప్రాథమిక హక్కుల పరిరక్షణ కొరకు న్యాయ స్థానాలు జారీ చేసే ప్రత్యేక ఆదేశాలను 'రిట్లు' అందురు.
3) పౌరులు తమ ప్రాథమిక హక్కుల పరిరక్షణ కొరకు ఆర్టికల్ 32 ప్రకారం నేరుగా సుప్రీంకోర్టును లేదా ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయించవచ్చును.
4) ఈ రిట్లను జారీచేసే పద్ధతిని అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించాడు.

**83) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. ప్రాథమిక హక్కుల పరిరక్షణలో సుప్రీంకోర్టుకు మాత్రం ప్రత్యేకమైన ప్రాథమిక విచారణ పరిధి ఉంటుంది. అందుకే సుప్రీం కోర్టును 'ప్రాథమిక హక్కుల పరిరక్షణ కర్త' అంటారు.
బి. హెబియస్ కార్పస్ అనగా ఒక వ్యక్తిని భౌతికంగా కోర్టు ముందు హాజరు పరచడం.

పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**84) హెబియస్ కార్పస్‌కు సంబంధించి.......**
ఎ. హెబియస్ కార్పస్ అనే పదం 'లాటిన్ భాష' నుండి వచ్చింది. ఇది పురాతన రిట్.
బి. ఆర్టికల్ 19-22 వరకు పొందుపరచిన వ్యక్తిగత స్వేచ్ఛలకు భంగం కల్గినపుడు ఈ రిట్‌ను జారీ చేస్తారు.
సి. అరెస్ట్ అయిన వ్యక్తిని 24 గంటలలోగా సమీప న్యాయస్థానం లో హాజరుపర్చాలి. లేని పక్షంలో ఈ రిట్ దాకలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని న్యాయ స్థానం ముందు హాజరుపర్చాలని కోర్టు ఆదేశి స్తుంది.
డి. ఈ రిట్‌ను ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేట్ సంస్థలకు కూడా జారీ చేయవచ్చు
పై వాక్యాలలో సరైనవి ఏవి?
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు

**85) కింది వాక్యాలను గమనించండి?**
ఎ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 231 ప్రకారం రెండు లేదా అంత కంటె ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టు ఏర్పాటు చేయవచ్చు
బి. ఆర్టికల్ 241 ప్రకారం కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక హైకోర్టు లను ఏర్పాటు చేయవచ్చు.
సి. మనదేశంలో హైకోర్టు కల్గి ఉన్న ఏకైక కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీ. ఢిల్లీ హైకోర్టును 1966లో ఏర్పాటు చేశారు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**86) కింది వాటిలో తప్పుగా ఉన్నది?**
1) భారతదేశంలో అత్యధికంగా హైకోర్టు న్యాయమూర్తులను కల్గి ఉన్నది - అలహాబాద్ హైకోర్టు
2) భారతదేశంలో అతి తక్కువ హైకోర్టు న్యాయమూర్తులను కలిగి ఉన్నది - సిక్కిం హైకోర్టు
3) హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయించేటపుడు - ఆ రాష్ట్ర జనాభాను, కేసుల సంఖ్య ఆధారంగా తీసుకుంటారు.
4) హైకోర్టు న్యాయమూర్తులను తమ రాజీనామాలను గవర్నర్‌కు సమర్పించాలి.

**87) కింది వారిలో ఎవరు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు (ప్రస్తుతం AP, TS ల ఉమ్మడి హైకోర్టు)లో మహిళా న్యాయమూర్తిగా విధులు నిర్వహించలేదు.?**
1) జస్టిస్ అమరేశ్వరి
2) జస్టిస్ T. మీనాకుమారి
3) జస్టిస్ G. రోహిణి
4) జస్టిస్ V. లీలావతి

**88) కింది వాక్యాలను గమనించండి?**
ఎ. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొదట మహిళా న్యాయమూర్తి - జస్టిస్ G. రోహిణి.
బి. ఢిల్లీ హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి - జస్టిస్ G. రోహిణి
సి. జస్టిస్ రోహిణి, 14 ఏప్రిల్ 1955న విశాఖ పట్నంలో (AP) జన్మించారు. ఈమె బ్యాచులర్ డిగ్రీని ఉస్మానియా యూనివర్సిటి లో చేశారు.
పై స్టేట్‌మెంట్లలో సరైవని ఏవి?
1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**89) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. సుప్రీంకోర్టులో సీనియర్ వ్యక్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించడం ఒక సంప్రదాయం. ఈ సంప్రదాయాన్ని 1973లో తొలిసారిగా ఉల్లంఘించారు.
బి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయ మూర్తులు పార్లమెంటుచే అభిశంసన తీర్మానంతో 2/3 మెజారిటీతో పదవి నుంచి తొలగిస్తారు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**90) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయ మూర్తులను అధికారికంగా పార్లమెంటు సలహా మేరకు రాష్ట్రపతిచే తొలగించబడతారు.
బి. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎవరిని తొలగించలేదు. అయితే సుప్రీంకోర్టు న్యాయమూర్తి V. రామస్వామి పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టినా అది వీగిపోయింది.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**91) కోర్ట్ ఆఫ్ రికార్డ్ (Court of Record) కు సంబంధించి కింది వాటిని చదవండి?**
ఎ. ఆర్టికల్ 139 ప్రకారం సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను రికార్డుల రూపంలో భద్రపరిచి ఉంచుతుంది.
బి. ఇవి ఆయా వివాదాలలో మార్గదర్శక సూత్రాల వలె మిగిలిన న్యాయస్థానాలు అనుకరిస్తాయి.
సి. ఈ కోర్ట్ ఆఫ్ రికార్డ్ ధిక్కారణ కోర్టు ధిక్కారణ నేరంగా పరగణించి 30,000 రూపాయల జరిమానా, ఒక సంవత్సరం కారాగార శిక్ష విధించే అధికారం ఉంది.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**92) 'మాండమస్' రిట్‌కు సంబంధించి....**
ఎ. మాండమస్ అంటే 'ఆదేశం' అని అర్థం.
బి. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు జారీ చేసే అత్యున్నత ఆదేశంగా దీన్ని చెప్పవచ్చు.
సి. ప్రభుత్వ ఉద్యోగి/అధికారి లేదా ప్రభుత్వ సంస్థ తమ చట్ట బద్ధమైన విధులను నిర్వర్తించనపుడు వాటిని నిర్వర్తించమని న్యాయస్థానం ఇచ్చే ఆదేశం.
డి. రాష్ట్రపతి, గవర్నర్లకు, మాండమస్ రిట్ వర్తించదు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు

**93) ప్రొహిబిషన్ రిట్‌కు సంబంధించి......**
ఎ. ప్రొహిబిషన్ అంటే 'నిషేధించడం' అని అర్థం
బి. ఏదైన దిగువ కోర్టు లేదా ట్రిబునల్ తన పరిధిని అతిక్రమించి

కేసులు విచారిస్తున్నపుడు, ఆ విచారణను తదుపరి ఆదేశాల వరకు విచారణ నిలిపివేయాలని కోర్టు ఆదేశించడం.
సి. దిగువ కోర్టులు తమ పరిధులను అతిక్రమించకుండా నిరోధించడమే ఈ రిట్ ముఖ్య ఉద్దేశ్యం.
డి. ప్రొహిబిషన్ న్యాయసంస్థలకు మాత్రమే వర్తిస్తుంది. పాలనాపర సంస్థలకు, చట్టపర సంస్థలకు ఇది వర్తించదు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి,డి

**94) సెర్షియోరరీ రిట్‌కు సంబంధించి.....**
ఎ. సెర్షియోరరీ అనగా సుపీరియర్ లేదా బ్రింగ్ ద రికార్డ్స్ అని అర్థం.
బి. ఏదైనా దిగువ కోర్టు తన పరిధిని అతిక్రమించి తీర్పును వెలువరించినపుడు, దాని రద్దు చేసి కేసును పై స్థాయి కోర్టుకు బదిలీ చేయాలని ఇచ్చే ఆదేశం.
సి. ఈ రిట్ ముఖ్య ఉద్దేశ్యం దిగువ న్యాయస్థానాలు తమ పరిధులను అతిక్రమించకుండా నిరోధించడమే.
డి. సెర్షియోరరీని ప్రైవేట్ సంస్థలు, శాసన సంస్థలకు వ్యతిరేకంగా జారీ చేయరు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి మాత్రమే 2) బి, సి, డి మాత్రమే
3) ఎ, బి, సి, డి 4) ఏదీకాదు

**95) జస్టిస్ కోకా సుబ్బారావుకు సంబంధించి.......**
ఎ. 15 జులై 1902లో రాజమండ్రిలో జన్మించిన కోకా సుబ్బారావు గారు మద్రాస్ లా కాలేజ్‌లో న్యాయవిద్యను అభ్యసించారు.
బి. జస్టిస్ కోకా సుబ్బారావుగారు ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగాను, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రదాన న్యాయమూర్తిగాను, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను విధులు నిర్వర్తించారు.
సి. గోలక్‌నాథ్ కేసులో ప్రాథమిక హక్కులను సవరించరాదని చారిత్రాత్మక తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి - కోకా సుబ్బారావు
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**96) కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
ఎ. ప్రొహిబిషన్ - ఇది కేవలం కింది కోర్టులు విచారించే కేసులను నిలిపివేస్తుంది.
బి. సెర్షియోరరీ - దిగువ కోర్టులను నియంత్రించడంతోపాటు అవి చేసిన తప్పులను కూడా సవరిస్తుంది.
సి. కోవారంటో - ప్రజా పదవుల దుర్వినియోగాన్ని అరికట్టడం.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, సి 4) ఎ, బి, సి

**97) కింది ఏ రాష్ట్రంలో, ఆ రాష్ట్ర భౌగోళిక పరిధిలో హైకోర్టు లేదు?**
1) త్రిపుర 2) మణిపూర్
3) మిజోరాం 4) మేఘాలయ

**98) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 348 ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టులలో ఉపయోగించే భాషను నిర్ధారించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.
బి. ఆర్టికల్ 348(1) ప్రకారం సుప్రీంకోర్టు హైకోర్టులలో న్యాయ ప్రక్రియ ఇంగ్లీషులోనే జరగాలి.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**99) కింది వాక్యాలను గమనించండి?**
ఎ. ఉరిశిక్షను విధించే అధికారం కలిగిన న్యాయస్థానం 'జిల్లా సెషన్సు కోర్టు'.
బి. ఉరిశిక్షకు క్షమాబిక్ష పెట్టే అధికారం కేవలం రాష్ట్రపతికి మాత్రమే కలదు.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**100) కింది వాక్యాలను పరిశీలించండి?**
ఎ. కలకత్తా హైకోర్టు 1 జులై 1862 నుండి ప్రారంభమయినది.
బి. ప్రస్తుతం భారతదేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.
సి. 1866లో అలహాబాద్ హైకోర్టు ఏర్పాటు చేయబడినది.
డి. కేంద్రపాలిత ప్రాంతాలు సమీప రాష్ట్ర హైకోర్టు పరిధిలోకి వస్తాయి. అయితే స్వంత హైకోర్టు కలిగిన ఏకైక కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీ.
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**101) న్యాయసమీక్ష అనే భావన ఏ దేశం నుంచి గ్రహించబడింది?**
1) బ్రిటన్ 2) ఆస్ట్రేలియా
3) అమెరికా 4) కెనడా

**102) సుప్రీంకోర్టు న్యాయమూర్తి తొలగింపు విధానము?**
1) ప్రధానమంత్రి తొలగిస్తాడు.
2) రాష్ట్రపతి తొలగిస్తారు.
3) పార్లమెంటులోని ఉభయసభలు 1/2 వంతుల మెజారిటీతో ఆమోదించిన తీర్మానం మేరకు తొలగిస్తారు.
4) తొలగింపు తీర్మానాన్ని పార్లమెంటు ఉభయ సభలలో దేనికదే సభలో హాజరైన మొత్తం సభ్యులలో 2/3 వంతు మెజారిటీతో ఆమోదించాలి. మరియు ఇలా ఆమోదించినవారి సంఖ్య ఒక్కో సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో సగం కంటే ఎక్కువగా ఉండాలి.

**103) న్యాయవ్యవస్థ స్వతంత్రతకు వీలు కల్పించని అంశం ?**
1) పదవీకాల భద్రత
2) న్యాయమూర్తుల జీతభత్యాలను వారు పదవిలో ఉండగా మార్చడానికి లేదు.
3) జీతభత్యాలను శాసనశాఖ ద్వారా ఆమోదం పొందనవసరం లేదు.
4) పదవీ విరమణ చేసిన తర్వాత అదే కోర్టులో ప్రాక్టీస్ చేయవచ్చు.

**104) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించేది?**
1) ప్రధానన్యాయమూర్తి సలహా మేరకు రాష్ట్రపతి
2) రాష్ట్రపతి స్వయంగా
3) క్యాబినెట్ సలహా మేరకు రాష్ట్రపతి
4) కేంద్రమండలి సలభా మేరకు రాష్ట్రపతి

105) న్యాయవ్యవస్థ అభివృద్ధికి అనుకూలం కాని అంశం?
1) లోక్‌అదాలత్
2) వినియోగదారుల రక్షణకోర్టులు
3) ప్రజాప్రయోజన వ్యాజ్యం
4) న్యాయవస్యవస్థలో జవాబుదారీ లేకపోవడం

106) న్యాయవ్యవస్థ క్రియాశీలతకు సంబంధించి క్రింది వాటిలో సరైనది ఏది?
1) కార్యనిర్వాహక శాఖకు న్యాయశాఖ ఇచ్చే ఆదేశాలు
2) కార్యనిర్వాహకవర్గం వైఫల్యం వల్ల న్యాయ వ్యవస్థ క్రియాశీలత అవసరమైంది.
3) శాసనసభలు కార్యనిర్వాహకశాఖను నియంత్రించలేకపోవడం.
4) పైవన్నీ

107) సుప్రీంకోర్టు ప్రాథమిక అధికార పరిధిలోని అంశాలు?
1) ప్రాథమిక హక్కుల మీద వివాదాలు
2) కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాలు
3) రాష్ట్రాల మధ్య వివాదాలు
4) పైవన్నీ

108) హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించే దెవరు?
1) రాష్ట్ర ప్రభుత్వం 2) భారత రాష్ట్రపతి
3) రాష్ట్ర గవర్నర్ 4) పార్లమెంటు

109) సుప్రీంకోర్టు న్యాయమూర్తి అర్హతలు ఏవి?
1) భారతీయ పౌరసత్వం
2) హైకోర్టులో న్యాయమూర్తిగా 5 సం॥ అనుభవం లేదా హైకోర్టులో న్యాయవాదిగా 10 సం॥ అనుభవం
3) రాష్ట్రపతి దృష్టిలో ప్రఖ్యాత న్యాయనిపుణుడు
4) పైవన్నీ

110) హైకోర్టు న్యాయమూర్తి నియామకానికి కావలసిన అర్హతలు?
1) భారతీయ పౌరసత్వం
2) దేశంలోని ఏదైనా న్యాయాధికారిగా 10 సంవత్సరాల అనుభవం
3) హైకోర్టు న్యాయవాదిగా 10 సంవత్సరాల అనుభవము
4) పైవన్నీ

111) హైకోర్టు న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి ఏది నిజం?
1) రాష్ట్రపతి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంబంధిత రాష్ట్ర గవర్నర్‌ను, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రాష్ట్రపతి హైకోర్టు న్యాయమూర్తిని నియమిస్తాడు.
2) సంబంధిత రాష్ట్ర గవర్నర్‌ను మాత్రమే సంప్రదిస్తాడు.
3) సంబంధిత హైకోర్టు ప్రధానన్యాయమూర్తిని మాత్రమే సంప్రదిస్తాడు.
4) పైవన్ని

112) ఏ నిబంధన ప్రకారము సుప్రీంకోర్టును ఏర్పాటు చేశారు?
1) 124 2) 224 3) 324 4) 424

113) భారత రాజ్యాంగంపై వ్యాఖ్యానం చెప్పే అధికారం ఎవరికుంది?
1) సుప్రీంకోర్టు 2) పార్లమెంటు
3) ప్రధానమంత్రి 4) రాష్ట్రపతి

114) షాబానో కేసు దీనిని తెలియజేస్తుంది?
1) ఒకే మతాన్ని 2) ఒకే పౌరస్మృతి
3) ఆస్థిహక్కు 4) ఏవీకావు

115) ఇందిరాగాంధీ (1975) ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఎవరు?
1) జస్టిస్ సిన్హా 2) జస్టిస్ హిదయతుల్లా
3) జస్టిస్ రే 4) జస్టిస్ చౌదరి

116) అమెరికా సుప్రీంకోర్టు మార్బరీ Vs మాడిసన్ కేసులో ఇచ్చే తీర్పు క్రింది దానిని ఏర్పరచుటకు దారి తీసింది?
1) ఏకీకృత న్యాయవ్యవస్థ
2) సమన్యాయపాలన
3) న్యాయసమీక్ష 4) ఏవీకావు

117) సుప్రీంకోర్టు తన కార్యకలాపాలను ఢిల్లీలోనే జరుపుతుంది. అయితే క్రింది సందర్భంలో ఢిల్లీ వెలుపల కూడా విచారణ జరపగలదు.?
1) రాష్ట్రపతి కోరిన పక్షంలో
2) ప్రధానమంత్రి కోరిన పక్షంలో
3) పార్లమెంటు కోరిన పక్షంలో
4) రాష్ట్రపతి అనుమతితో భారత ప్రధాన న్యాయమూర్తి కోరిన పక్షంలో

118) న్యాయసమీక్ష పరిధిలోకి వచ్చేవి?
1) పార్లమెంటు చట్టాలు
2) రాజ్యాంగసవరణలు
3) రాష్ట్ర విధానసభ చేసిన చట్టాలు
4) పైవన్నీ

119) రాష్ట్రానికి న్యాయసలహాలు ఇచ్చే అత్యున్నతాధికారి ?
1) అటార్నీ జనరల్
2) అడ్వకేట్ జనరల్
3) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి
4) హైకోర్టు ప్రధానన్యాయమూర్తి

120) అడ్వకేట్ జనరల్‌ను ఎవరు నియమిస్తారు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) గవర్నర్ 4) ముఖ్యమంత్రి

121) ఏ నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు తను ఇంతకు ముందు ఇచ్చిన తీర్పును తనకు తానే సమీక్ష చేసుకుంటుంది?
1) ప్రకరణ 137 2) ప్రకరణ 138
3) ప్రకరణ 139 4) ప్రకరణ 140

122) జిల్లాలో అత్యున్నత న్యాయస్థానం ఏది?
1) జిల్లా మేజిస్ట్రేట్
2) జిల్లా సెషన్స్ కోర్టు
3) 1వ తరగతి మెజిస్ట్రేట్
4) 2వ తరగతి మెజిస్ట్రేట్

123) ఏ ప్రకరణ ప్రకారము రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను పొంద గలడు?
1) 143 2) 144 3) 145 4) 146

124) భారత సుప్రీంకోర్టులో?
1) 18 న్యాయమూర్తులుంటారు.
2) 26 గురు న్యాయమూర్తులుంటారు.
3) 25 గురు న్యాయమూర్తులు, ఒక ప్రధాన న్యాయమూర్తి ఉంటారు.
4) 30 మంది న్యాయమూర్తులు, ఒక ప్రధాన న్యాయమూర్తి ఉంటారు.

125) హైకోర్టు విషయంలో కోర్టు ఆఫ్ రికార్డ్స్ అంటే?
1) అత్యధిక సంఖ్యలో కేసులను విచారించడం
2) కోర్టు తీర్పులను రద్దు చేయడం
3) కోర్టు తీర్పులను నమోదుచేసి భద్రపరచడం
4) పైవేవీకావు

126) హైకోర్టు న్యాయమూర్తులు రాజీనామాపత్రాన్ని ఎవరికి సమర్పించాలి?
1) రాష్ట్రపతి 2) న్యాయశాఖమంత్రికి
3) ప్రధానమంత్రికి 4) గవర్నర్

127) సుప్రీంకోర్టు మొట్టమొదటి ప్రధానన్యాయమూర్తి ఎవరు?
1) K. నియోగి 2) H.J. కానియా
3) M . హిదయతుల్లా 4) పై ఎవరూకాదు

128) రాష్ట్ర ప్రభుత్వ న్యాయసలహాదారు ఎవరు?
1) అడ్వకేట్ జనరల్
2) అటార్నీ జనరల్
3) రాష్ట్ర న్యాయకార్యదర్శి
4) రాష్ట్ర న్యాయశాఖమంత్రి

129) ఏ అధికరణం పరిపాలన ట్రిబ్యునల్స్ గురించి తెలుపుతుంది?
1) 320 2) 321
3) 323 4) 323(ఎ)

130) భారతదేశ న్యాయవ్యవస్థ లక్షణం?
1) ఏకీకృత సమగ్ర న్యాయవ్యవస్థ
2) స్వతంత్ర వ్యవస్థ
3) రాజ్యాంగపర వ్యవస్థ
4) పైవన్ని

131) ఫెడరల్ కోర్టును మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన సంవత్సరం?
1) 1935 2) 1947
3) 1948 4) 1950

132) సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయించేది?
1) పార్లమెంటు 2) రాష్ట్రపతి
3) ప్రధానన్యాయమూర్తి 4) రాజ్యాంగం

133) న్యాయసమీక్షలోని నూతన పోకడలను గుర్తించండి?
1) ప్రజాప్రయోజనవ్యాజ్యం
2) సుమోటో కేసులు 3) పైవేవి కాదు
4) 1 మరియు 2

134) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎవరికి బాధ్యత వహిస్తారు?
1) పార్లమెంట్ 2) రాష్ట్రపతి
3) ప్రజలకు 4) ప్రధానన్యాయమూర్తికి

135) సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయించేది?
1) పార్లమెంటు 2) రాష్ట్రపతి
3) ప్రధానన్యాయమూర్తి 4) రాజ్యాంగం

136) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి అర్హతలు?
1) 65 సంవత్సరాలు మించరాదు.
2) హైకోర్టులో 10 సం॥ న్యాయవాదిగా అనుభవం
3) హైకోర్టులో 5 సం॥ న్యాయమూర్తిగా అనుభవం
4) పై అన్ని సరైనవే

137) ఈ క్రింది వాటిలో సరిగా జతపరచనిది?
1) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి వేతనం నెలకు - రూ. 1,00,000
2) సుప్రీంకోర్టు న్యాయమూర్తి వేతనం నెలకు - 90,000 రూపాయలు
3) హైకోర్టు ప్రధానన్యాయమూర్తి వేతనం - 90,000 రూపాయలు
4) హైకోర్టు ఇతర న్యాయమూర్తుల వేతనం - 90,000 రూపాయలు

138) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎవరు తొలగిస్తారు?
1) ప్రధాన న్యాయమూర్తి సలహాతో రాష్ట్రపతి
2) పార్లమెంటు ప్రత్యేక తీర్మానం మేరకు రాష్ట్రపతి
3) అటార్నీ జనరల్ సలహా మేరకు రాష్ట్రపతి
4) పార్లమెంటు సంయుక్త తీర్మానం మేరకు రాష్ట్రపతి

139) సుప్రీంకోర్టు ప్రధాన స్థానం ఢిల్లీలో ఉంటుంది. అయితే సుప్రీం కోర్టు సమావేశాలు మరొకచోట కూడా జరపవచ్చు. అవి ఎక్కడ జరుగుతాయి?
1) ముంబాయి 2) చెన్నై
3) కలకత్తా
4) రాష్ట్రపతి, ప్రధానన్యాయమూర్తి నిర్ణయించిన ప్రదేశంలో

140) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల యొక్క జీతభత్యాలు?
1) ఎట్టి పరిస్థితులలో తగ్గించరాదు.
2) జాతీయ అత్యవసర పరిస్థితులలో తగ్గించవచ్చు.
3) ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో తగ్గించవచ్చు.
4) 2 మరియు 3

141) సుప్రీంకోర్టు స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు సంబంధించిన అంశము?
1) మంచి జీతభత్యాలు
2) కచ్చితమైన పదవీకాలం
3) పదవీవిరమణ తర్వాత న్యాయవాది వృత్తి చేపట్టరాదు.
4) పైవన్నీ

142) రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను ఏ విషయంలో కోరుతాడు?
1) ప్రధానమంతి నియామకం
2) అటార్నీ జనరల్ నియామకం
3) రాజ్యాంగానికి, చట్టానికి సంబంధించిన వివాదాలు
4) పైవన్ని

143) భారత సుప్రీంకోర్టును ప్రపంచంలోకెల్లా అత్యంత శక్తివంతమైన కోర్టుగా అభివర్ణించినది ఎవరు?
1) డా॥ B.R. అంబేద్కర్
2) K. M. మున్షీ 3) B.N. రావు
4) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

144) క్రింది వానిలో సరిగా జతపరచనిది?
1) ఆర్టికల్ 124 - సుప్రీంకోర్టు నిర్మాణం
2) ఆర్టికల్ 136 - స్పెషల్ లీవ్ పిటీషన్
3) ఆర్టికల్ 143 - సలహా పరిధి
4) ఆర్టికల్ 128 - ప్రారంభ పరిధి

145) ఈ క్రింది వాటిలో సుప్రీంకోర్టు అప్పీళ్ళ పరిధిలోనికి రానిదేది?
1) రాష్ట్రపతి ఎన్నిక వివాదాలు
2) సివిల్ వివాదాలు 3) సలహా వివాదాలు
4) క్రిమినల్ కేసులు

146) సుప్రీంకోర్టు సలహాను కోరే అధికారం ఎవరికి కలదు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) గవర్నర్ 4) పై అందరూ

147) రాజ్యాంగ వ్యాఖ్యానం సుప్రీంకోర్టు యొక్క ఏ పరిధిలోకి వస్తుంది?
1) ప్రారంభపరిధి 2) సలహాపరిధి
3) అప్పీళ్ళ పరిధి 4) ప్రత్యేక పరిధి

148) న్యాయసమీక్ష అధికారం ఎవరికి ఉన్నది?
1) పార్లమెంటు 2) రాష్ట్రపతి
3) సుప్రీంకోర్టు 4) పై అందరికి

149) ఒక రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించేది?
1) రాష్ట్రపతి 2) పార్లమెంటు
3) రాష్ట్ర శాసనసభ 4) గవర్నరు

150) హైకోర్టు న్యాయమూర్తులను ఎవరు తొలగిస్తారు?
1) గవర్నర్
2) పార్లమెంటు తీర్మానం మేరకు రాష్ట్రపతి
3) రాష్ట్ర శాసనసభ
4) రాష్ట్ర శాసనసభ తీర్మానం మేరకు రాష్ట్రపతి

151) హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాతలను ఎవరు నిర్ణయిస్తారు?
1) గవర్నర్ 2) రాష్ట్ర శాసనసభ
3) రాష్ట్రపతి 4) పార్లమెంటు

152) హైకోర్టు న్యాయమూర్తులు పదవి విరమణ తరువాత?
1) ఏ న్యాయస్థానంలో కూడా న్యాయవాది వృత్తిని చేపట్టరాదు.
2) న్యాయవాది వృత్తిని ఎక్కడైన చేపట్టవచ్చు.
3) సుప్రీంకోర్టులో మాత్రమే న్యాయవాది వృత్తిని చేపట్టాలి.
4) వారు పనిచేసిన హైకోర్టులు మినహా ఏ కోర్టులో అయిన న్యాయవాది వృత్తిని చేపట్టవచ్చు.

153) హైకోర్టు న్యాయమూర్తుల పెన్షన్ ఎక్కడి నుండి చెల్లిస్తారు?
1) రాష్ట్ర సంఘటిత నిధి
2) కేంద్ర సంఘటిత నిధి
3) రాష్ట్ర అసంఘటిత నిధి
4) రాష్ట్ర పబ్లిక్ నిధి

154) సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులు తమ రాజీనామా పత్రాన్ని ఎవరికి సమర్పిస్తారు?
1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి
2) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి
3) రాష్ట్ర గవర్నరుకు 4) రాష్ట్రపతి

155) ఈ క్రింది వాటిలో ఏ నిబంధన న్యాయసమీక్షకు సంబంధించినది కాదు?
1) 32 2) 13 3) 226 4) 136

156) హైకోర్టు పరిధిని పెంచే అధికారం ఎవరికి కలదు?
1) రాష్ట్రపతి 2) పార్లమెంటు
3) గవర్నర్ 4) సుప్రీంకోర్టు

157) సుప్రీంకోర్టు సలహాను?
1) ప్రభుత్వం పాటించితారాలి.
2) పాటించవలసిన అవసరం లేదు.
3) దిగువ న్యాయస్థానంలో పాటించి తీరాలి.
4) 2 మరియు 3

158) ఇంతవరకు అభిశంసనకు గురి అయిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరు ?
1) C.V ఆనంద్ 2) K. రామస్వామి
3) V. రామస్వామి 4) G. రామస్వామి

159) హైకోర్టు అదనపు న్యాయమూర్తుల పదవికాలం?
1) 2 సంవత్సరాలు 2) 4 సంవత్సరాలు
3) 5 సంవత్సరాలు 4) నిర్ణీతకాలం లేదు

160) జిల్లా న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?
1) గవర్నర్ 2) హైకోర్టు
3) ముఖ్యమంత్రి 4) అడ్వకేట్ జనరల్

161) పరిపాలనా ట్రిబ్యునల్‌ను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేశారు?
1) 42 2) 44 3) 45 4) 46

162) లోక్‌పాల్ అనే వ్యవస్థ దేనికి సంబంధించినది?
1) ఉన్నతస్థాయిలో అవినీతిని విచారణ జరిపే సంస్థ
2) ప్రజాకోర్టుకు సంబంధించినది
3) నేరపరిశోధనకు సంబంధించినది
4) పైవేవీకాదు

163) ఉరిశిక్షను నిర్ధారించే అధికారము ఏ కోర్టుకు ఉంది?
1) సుప్రీంకోర్టు 2) హైకోర్టు
3) జిల్లాకోర్టు 4) పైవన్ని

164) భారతదేశములో మొట్టమొదటిసారిగా మహిళకు ఉరిశిక్షను విధించిన హైకోర్టు?
1) అలహాబాదు 2) హైద్రాబాదు
3) పాట్నా 4) చండీఘర్

165) భారతదేశంలో న్యాయసమీక్ష అధికారం?
1) రాజ్యాంగపరమైనది
2) రాజ్యాంగేతరమైనది
3) చట్టబద్ధమైనది
4) పైవేవీకాదు

166) సుప్రీంకోర్టు మొట్టమొదటి ప్రధానన్యాయమూర్తి ఎవరు?
1) హీరాలాల్ J. కానియా 2) కోకా సుబ్బారావు
3) Y.V. చంద్రాచూడ్ 4) A.N. రే

167) సుప్రీంకోర్టు తీర్పు ధిక్కారనేరం క్రింద శిక్షకు గురైన మొదటి అధికారి?
1) వాసుదేవన్ 2) కృష్ణస్వామి
3) వెడుంజెలియన్ 4) పైవేవికాదు

168) భారతదేశంలో ఉన్న న్యాయవ్యవస్థ స్వరూపం?
1) ఏకీకృత సమగ్ర 2) స్వతంత్ర ప్రతిపత్తి
3) నిష్పక్షపాత 4) పైవన్నియు

169) సుప్రీంకోర్టు యొక్క ప్రారంభ పరిధినుంచి మినహాయించిన వివాదాలు?
1) ఆర్థిక సంఘ సిఫార్సులు
2) సుప్రీంకోర్టు ఏర్పడకముందు చేసుకున్న ఒప్పందాలు
3) అంతరాష్ట్ర నదీజలాల ట్రిబ్యునల్ తీర్పులు
4) పైవన్నియు

**170) ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు (పబ్లిక్ ఇంట్రస్ట్ లిటికేషన్స్) అనే భావన ఎక్కడ ప్రారంభమైనది?**

1) అమెరికా　2) ఇంగ్లాండ్

3) ఇండియా　4) ఆస్ట్రేలియా

**171) హైకోర్టు తర్వాత ఉన్న న్యాయస్థానములను ఏమని పిలుస్తారు?**

1) జిల్లా కోర్టులు　2) సబార్డినేట్ కోర్ట్స్

3) మున్సిఫ్ కోర్టు　4) సబ్ జడ్జ్ కోర్ట్

**172) ఈ క్రింది ఏ విషయాలలో సుప్రీంకోర్టుకు హైకోర్టుకు ఉమ్మడి పరిధి కలదు?**

1) ప్రాథమిక హక్కుల పరిరక్షణ

2) న్యాయసమీక్ష

3) మరణశిక్ష విధించడం

4) పైవన్నీ

**173) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. రాజ్యాంగంలోసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ప్రత్యేక అర్హతలను పేర్కొనలేదు.

బి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మరియు ఇతర న్యాయ మూర్తులను జాతీయ న్యాయ నియామకాల కమీషన్ సిఫారసు మేరకు రాష్ట్రపతి నియమిస్తాడు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**174) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఉపరాష్ట్రపతి ఎదుట పదవీ ప్రమాణం చేస్తారు.

బి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావాలంటే కనీసం 5 సంవత్సరాలు హైకోర్టులో లాయర్‌గా పనిచేసి ఉండాలి.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**175) భారత రాష్ట్రపతి, సుప్రీంకోర్టు సలహాను రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం అడగవచ్చు?**

1) 134　2) 134(1)

3) 143(1)　4) 154 (1)

**176) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. కింది స్థాయి కోర్టు నేరస్తుడు కాదని తీర్పు చెప్పిన వ్యక్తికి హైకోర్టు శిక్ష విధించినప్పుడు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయటానికి అవకాశం ఉంటుంది.

బి. సివిల్ వివాదం ఆస్తివిలువ లక్ష రూపాయల కంటే తక్కువ ఉన్నపుడే సుప్రీంకోర్టు అప్పీలు చేయడానికి అవకాశం కలదు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**177) కింది వానిలో సరికానిది ఏది?**

1) సుప్రీంకోర్టు నెలసరి వేతనం రూ. 1,00,000

2) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను భారత సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు.

3) సుప్రీంకోర్టు రెండవ ప్రధాన న్యాయమూర్తి నరసింహశాస్త్రి

4) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయస్సు 65 సంవత్సరాలు

**178) కింది వాక్యాలను పరిశీలించండి?**

ఎ. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడేందుకు కనిష్ఠ వయస్సును భారత రాజ్యాంగంలో పేర్కొనలేదు.

బి. కాన్ఫరెన్స్ ఆఫ్ చీఫ్ జస్టిస్ తీర్మానం ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియామకానికి అవసరమైన కనీస వయస్సు 55 సంవత్సరాలు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**179) సుప్రీంకోర్టు న్యాయమూర్తి తన రాజీనామాను ఎవరికి ఇస్తారు?**

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

2) భారత ప్రధానమంత్రి

3) భారత న్యాయశాఖా మంత్రి

4) భారత రాష్ట్రపతి

**180) సుప్రీంకోర్టు, ప్రథమ విచారణాధికారం (Original Jurisdiction) గూర్చి తెలిపే రాజ్యాంగం లోని ఆర్టికల్ ఏది?**

1) ఆర్టికల్ 129　2) ఆర్టికల్ 130

3) ఆర్టికల్ 131　4) ఆర్టికల్ 132

**181) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. భారత రాష్ట్రపతి ఉరిశిక్షను రద్దు చేయగలడు.

బి. గవర్నర్ ఉరిశిక్షను రద్దు చేయగలడు.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**182) కింది వాక్యాలను గమనించండి?**

ఎ. పార్లమెంటు సిఫార్సు మేరకు భారత రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగిస్తారు.

బి. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను రుజువు కాబడిన దుష్ప్రవర్తన, అసమర్థత కారణాలపై తొలగించవచ్చు

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి　4) ఏదీకాదు

**183) సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించుటకు భారత రాజ్యాంగం లో పేర్కొన్న కనీస వయస్సు ఎంత?**

1) 55　2) 56

3) 57　4) పేర్కొనలేదు

**184) హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను ఏ విధంగా చెల్లిస్తారు?**

1) భారత సంఘటిత నిధి

2) రాష్ట్ర సంఘటిత నిధి

3) కేంద్ర సంఘటిత నిధి

4) ఆ రాష్ట్ర రెవిన్యూ నిధి

**185) హైకోర్టు న్యాయమూర్తులను నియమించునది ఎవరు?**

1) రాష్ట్ర గవర్నర్　2) రాష్ట్ర ఆర్థికమంత్రి

3) కేంద్ర న్యాయశాఖ　4) రాష్ట్రపతి

**186) గృహహింస చట్టం ఎప్పటి నుండి అమల్లోకి వచ్చింది?**

1) 25 అక్టోబరు 2005

2) 26 అక్టోబరు 2005

3) 25 అక్టోబరు 2006

4) 26 అక్టోబరు 2006

187) కింది వాక్యాలను పరిశీలించండి?

ఎ. దేశంలోని మొట్టమొదట e-courts ప్రవేశపెట్టిన రాష్ట్రం - హర్యానా

బి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన మొదటి మహిళ - లీలాసేత్

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**(188-197) కింది ఇచ్చిన అంశాలలో ఒక్కోదానిలో రెండు స్టేట్‌మెంట్లు న్నాయి. వాటిలో ఒకదాన్ని 'నిశ్చిత వాక్యం' (A) అనీ, రెండవదాన్ని హేతువు (R) అనీ పేర్కొనడమైంది. మీరు రెండు స్టేట్‌మెంట్లనూ జాగ్రత్తగా పరిశీలించి, కింద ఇచ్చిన సంకేతాలను ఉపయోగించు కొని, ఈ రెండు అంశాలకు సరైన సమాధానం ఎంపిక చేయండి**

1) A మరియు R లు రెండూ విడివిడిగా వాస్తవాలే. A కి R సరైన వివరణ.
2) A మరియు R లు రెండూ విడివిడిగా వాస్తవాలే.కాని A కి R సరైన వివరణ కాదు.
3) A వాస్తవం R అవాస్తవం.
4) A అవాస్తవం R వాస్తవం.

188) నిశ్చితవాక్యం (A): ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిన్హా 1975లో తీర్పు ఇవ్వడం జరిగింది.

**హేతువు (R):** ఆ తీర్పు వెలువడిన తర్వాత కాలం నుండి భారత ప్రధాని పదవిని స్వీకరించలేదు.

189) నిశ్చితవాక్యం (A): మౌలిక రాజ్యాంగంలో ట్రిబ్యునల్స్‌కు సంబంధించిన ప్రస్తావన లేదు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్స్ 323A, 323Bలో ట్రిబ్యునళ్ళ గురించి పేర్కొనడం జరిగింది.

**హేతువు (R):** కొన్ని ప్రత్యేక వివాదాలను సత్వర పరిష్కారం కోసం మరియు సాంకేతికపరమైన, సంక్లిష్టపరమైన ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు వివాదాలను పరిష్కరించడానికి ట్రిబ్యునళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది.

190) నిశ్చితవాక్యం (A): భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చినపుడు సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఏడుగురు ఇతర న్యాయ మూర్తులు ఉండేవారు.

**హేతువు (R):** ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, 30 మంది ఇతర న్యాయమూర్తులు ఉన్నారు.

191) నిశ్చితవాక్యం (A): రాజ్యాంగంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి ప్రత్యేక అర్హతలను పేర్కొనలేదు.

**హేతువు (R):** న్యాయమూర్తులే న్యాయమూర్తులను నియమిస్తున్న కొలీజియం వ్యవస్థను మొదటిసారిగా 1983లో ప్రారంభించారు.

192) నిశ్చితవాక్యం (A): సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు నిర్ణీత పదవీ కాలం ఉండదు.

**హేతువు (R):** లా కమీషన్ మరియు రాజ్యాంగ పునఃసమీక్ష కమీషన్‌లు పదవీ విరమణ వయస్సును 67 సంవత్సరాలకు పెంచాలని సూచించినవి.

193) నిశ్చితవాక్యం (A): ఆర్టికల్ 231 ప్రకారం రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు పార్లమెంటు ఒక చట్టం ద్వారా ఉమ్మడి హైకోర్టును ఏర్పాటు చేసింది.

**హేతువు (R):** రాజ్యాంగంలోని ఆర్టికల్ 231 ప్రకారమే ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టును హైదరాబాదులో ఏర్పాటు చేశారు.

194) నిశ్చితవాక్యం (A): హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను పార్ల మెంటు నిర్ణయిస్తుంది.

**హేతువు (R):** ఆర్థిక అత్యవసర పరిస్థితిలో కూడా హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను తగ్గించడానికి వీలులేదు.

195) నిశ్చితవాక్యం (A): హైకోర్టు తీర్పులను రాష్ట్రంలోని అన్నిదిగువ న్యాయస్థానాలు, వ్యక్తులు, సంస్థలు గౌరవించాలి. హైకోర్టు తీర్పులను దిగువ న్యాయస్థానాలు సాక్ష్యాలు మరియు ఆధారాలుగా తీసుకొని తమ తీర్పులను వెలువరించారు.

**హేతువు (R):** సెషన్సు కోర్టు మరణశిక్షను విధించినా లేదా 7 సంవత్సరాలకంటే ఎక్కువ శిక్ష విధించినా అలాంటి కేసులన్నింటి ని హైకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు.

196) నిశ్చితవాక్యం (A): ఉరిశిక్షను విధించే అధికారం కలిగిన న్యాయ స్థానం 'జిల్లా సెషన్ కోర్టు' ఉరి శిక్షను ధృవీకరించే అధికారం కలిగిన కోర్టు - హైకోర్టు.

**హేతువు (R):** ఉరిశిక్షకు క్షమాబిక్ష పెట్టే అధికారం కేవలం రాష్ట్రపతికి మాత్రమే కలదు. ఈ విషయంలో రాష్ట్రపతి ఏ న్యాయ స్థానానికి జవాబుదారి కాదు.

197) నిశ్చితవాక్యం (A): ఆర్టికల్ 230 ప్రకారం పార్లమెంటు ఒక శాసనం ద్వారా హైకోర్టు పరిధిలోకి కేంద్రపాలిత ప్రాంతాన్ని చేర్చ వచ్చు లేదా తొలగించవచ్చును.

**హేతువు (R):** కేంద్రపాలిత ప్రాంతాలు సమీప రాష్ట్ర హైకోర్టు పరిధిలోకి వస్తాయి. అయితే స్వంత హైకోర్టు కలిగిన ఏకైక కేంద్ర పాలిత ప్రాంతం - పుదుచ్చేరి.

198) ఒకే ఒక రోజు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినది ఎవరు?

1) A.P. ఝా (అలహాబాద్ హైకోర్టు)
2) B.P. ఝా (పాట్నా హైకోర్టు)
3) N.P. ఝా (పాట్నా హైకోర్టు)
4) S.P. ఝా (పాట్నా హైకోర్టు)

199) కింది వాటిని జతపరచండి?

| హైకోర్టు | ఉన్న ప్రాంతం |
|---|---|
| ఎ) కేరళ | 1. గౌహతి |
| బి) అస్సాం | 2. కటక్ |
| సి) ఒడిశా | 3. జోధ్‌పూర్ |
| డి) రాజస్థాన్ | 4. ఎర్నాకుళం |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| 1) | 4 | 2 | 1 | 3 |
| 2) | 2 | 4 | 1 | 3 |
| 3) | 1 | 4 | 2 | 3 |
| 4) | 4 | 1 | 2 | 3 |

200) కింది వాక్యాలను పరిశీలించండి?

ఎ. ఆర్టికల్ 323A ప్రకారం పార్లమెంట్ 1995లో పరిపాలనా ట్రిబ్యునల్ చట్టాన్ని రూపొందించింది.

బి. నవంబర్ 1996లో ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, అలహాబాద్ లలో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయబడినవి.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) ఏదీకాదు

**సుప్రీంకోర్టు - హైకోర్టు - KEY**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 1 | 2) 3 | 3) 1 | 4) 3 | 5) 1 | 6) 3 | 7) 3 | 8) 2 | 9) 4 | 10) 2 | 11) 4 | 12) 3 | 13) 3 |
| 14) 4 | 15) 1 | 16) 2 | 17) 4 | 18) 3 | 19) 4 | 20) 1 | 21) 2 | 22) 4 | 23) 4 | 24) 4 | 25) 1 | 26) 4 |
| 27) 3 | 28) 1 | 29) 3 | 30) 2 | 31) 3 | 32) 3 | 33) 3 | 34) 2 | 35) 4 | 36) 2 | 37) 1 | 38) 1 | 39) 2 |
| 40) 2 | 41) 2 | 42) 3 | 43) 1 | 44) 1 | 45) 4 | 46) 2 | 47) 3 | 48) 4 | 49) 1 | 50) 4 | 51) 1 | 52) 3 |
| 53) 1 | 54) 2 | 55) 2 | 56) 3 | 57) 2 | 58) 4 | 59) 2 | 60) 3 | 61) 2 | 62) 4 | 63) 4 | 64) 4 | 65) 3 |
| 66) 2 | 67) 1 | 68) 1 | 69) 4 | 70) 2 | 71) 3 | 72) 4 | 73) 4 | 74) 2 | 75) 2 | 76) 1 | 77) 2 | 78) 1 |
| 79) 3 | 80) 2 | 81) 2 | 82) 4 | 83) 3 | 84) 3 | 85) 3 | 86) 4 | 87) 4 | 88) 2 | 89) 3 | 90) 3 | 91) 2 |
| 92) 3 | 93) 4 | 94) 3 | 95) 3 | 96) 4 | 97) 3 | 98) 2 | 99) 3 | 100) 4 | 101) 3 | 102) 4 | 103) 4 | 104) 1 |
| 105) 4 | 106) 4 | 107) 4 | 108) 2 | 109) 4 | 110) 4 | 111) 1 | 112) 1 | 113) 1 | 114) 2 | 115) 1 | 116) 3 | 117) 4 |
| 118) 4 | 119) 2 | 120) 3 | 121) 1 | 122) 2 | 123) 1 | 124) 4 | 125) 3 | 126) 1 | 127) 2 | 128) 1 | 129) 4 | 130) 1 |
| 131) 1 | 132) 1 | 133) 4 | 134) 1 | 135) 1 | 136) 4 | 137) 4 | 138) 2 | 139) 4 | 140) 3 | 141) 4 | 142) 3 | 143) 4 |
| 144) 4 | 145) 1 | 146) 1 | 147) 3 | 148) 3 | 149) 2 | 150) 2 | 151) 4 | 152) 4 | 153) 2 | 154) 4 | 155) 4 | 156) 2 |
| 157) 2 | 158) 3 | 159) 1 | 160) 1 | 161) 1 | 162) 1 | 163) 1 | 164) 1 | 165) 1 | 166) 1 | 167) 1 | 168) 4 | 169) 1 |
| 170) 1 | 171) 2 | 172) 1 | 173) 3 | 174) 4 | 175) 3 | 176) 1 | 177) 3 | 178) 3 | 179) 4 | 180) 3 | 181) 1 | 182) 3 |
| 183) 4 | 184) 3 | 185) 4 | 186) 4 | 187) 2 | 188) 3 | 189) 2 | 190) 2 | 191) 3 | 192) 2 | 193) 3 | 194) 3 | 195) 2 |
| 196) 2 | 197) 3 | 198) 2 | 199) 4 | 200) 4 | | | | | | | | |